ఉపాధిహామీ పనుల్లో అవకతవకలుండొద్దు

- ఎంపీపీ విజయా జైపాల్‌నాయక్

సమావేశంలో మాట్లాడుతున్నఎం పీపీవిజ య

వెల్దండ జనవరి 23 : ఉపాధిహామీ పనుల్లో అవకతవకలకు తావివ్వకుండా, పారదర్శకంగా పనులు చేట్టాలని ఎంపీపీ విజయా జైపాల్‌నాయక్ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధిహామీ పనుల సోషల్ ఆడిట్‌పై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో మండలంలో జరిగిన ఉపాధి హామీ పనులు, పురోగతి, నిధులు, ఖర్చు తదితర వివరాలపై గ్రామాల వారిగా సోషల్‌ఆడిట్ బృందాలు ఆడిట్ నిర్వహించి, వాటి వివరాల ప్రజావేదికలో వెల్లడించనున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అంబూడ్స్‌పర్సన్ నల్లజంగయ్య, ఎస్‌టీఎం సాయిజ్ఞానేశ్వర్, డీఆర్వీ అనిల్‌కుమార్, ఏపీవో ఈశ్వర్‌జీ, ఈసీ దేవేందర్‌గౌడ్ కార్యదర్శులు, ఫీల్డ్‌అ సిస్టెంట్లుతది తరులు ఉన్నారు.

గురుకుల స్టడీ మెటీరియల్ పంపిణీ

అమ్రాబాద్, జనవరి 23 : మండలంలోని మాదవానిపల్లిలో భారత విద్యా ఉద్యమం ఆధ్వర్యంలో 5వ తరగతిలో గురుకుల ప్రవేశానికి స్టడీ మెటీరియల్‌ను ఉపాధ్యాయుడు వెంకటేశ్ మంగళవారం విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 4వ తరగతి చదువుతున్న విద్యార్థులకు 5వ తరగతి గురుకుల పాఠశాలలో సీటు సాధించేందుకు స్టడీ మెటీరియల్ ఉపయోగపడుతుందని తెలిపారు. దీంతోపాటు సంస్థ ఆధ్వర్యంలో ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం గురుకుల ఆన్‌లైన్ ఉచిత తరగతులు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో సంస్థప్రతి నిధులు లక్ష్మీదేవి, వీరనారాయణ, శంకర్ పాల్గొన్నారు.

అరుణ్‌కుమార్‌కు సన్మానం

అరుణ్‌కుమార్‌నుస న్మానిస్తున్న దృశ్యం

నాగర్‌కర్నూల్‌టౌన్, జనవరి 23 : జిల్లా కేంద్రానికి చెందిన ఫిజిక్స్ ఫ్యాకల్టీ, రచయిత అరుణ్‌కుమార్‌ను హైదరాబాద్‌లోని త్యాగరాయ గానసభ మెయిన్‌హాల్‌లో నిర్వహించిన శ్రీశ్రీ కళావేదిక 127వ జాతీయ శతాదిక కవి సమ్మేళనంలో సన్మానించారు. శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ జన్మదిన వేడుకల్లో వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసిన కవులు, కవిత్వాలు, కళాకారుల ప్రదర్శనలు, పుస్తకావిష్కరణలతో సభ ఎన్నో ప్రత్యేకతలు సంతరించుకున్నది. అతిథులు, కవులు, తెలుగు వెలుగు ఎప్పటికీ కొనసాగాలని తెలుగు భాషా గొప్పతనాన్ని భవిష్యత్ తరాలకుతెలి యజేయాలని వారు ఆకాంక్షించారు.

విద్యార్థులకు చెకుముఖి పరీక్ష

కొల్లాపూర్, జనవరి 23: పట్టణంలోని జెడ్పీ గాంధీ స్మారకోన్నత పాఠశాలలో విద్యార్థులకు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సైన్స్ చెకు ముఖి పోటీలను మంగళవారం నిర్వహించగా, ప్రశ్నాపత్రాలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి విడుదల చేశారు. కార్యక్రమంలో విద్యార్థులతోపాటు సైన్స్ ఉపాధ్యాయులు బాలయ్య, భాస్కర్ పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

తిమ్మాజిపేట, జనవరి 23 : మండలకేంద్రంలో ఈ నెల 28న నిర్వహించే యూటీఎఫ్ జిల్లా విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌శర్మ కోరారు. ఈ మేరకు మంగళవారం సమావేశానికి సంబంధించిన కరపత్రాలను తిమ్మాజిపేట జిల్లా పరిషత్ పాఠశాలలో ఎంఈవో శ్రీనివాసులు, నోడల్ అధికారి సత్యనారాణశెట్టి ఆవిష్కరించారు. ఈ సమావేశానికిఉ పాధ్యాయులు అధికసంఖ్యలో తరలిరావాలని కోరారు.

కేజీబీవీ ఉద్యోగులకు భద్రత కల్పించాలి

చారకొండ, జనవరి 23 : కేజీబీవీలో పని చేస్తున్న బోధన, బోధనేతర ఉద్యోగులకు భద్రత కల్పించాలని యూటీఎఫ్ మండల అధ్యక్షుడు మహిపాల్‌నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో కేజీబీవీలో యూటీఎఫ్ క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేజీబీవీలో ఏన్నో ఏండ్లుగా పనిచేస్తున్న ఉద్యోగులకు కనీస వేతనాలు ఇవ్వకుండా వెట్టిచాకిరీ చేయించుకుంటున్నారన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారికి న్యాయం చేయాలని చెప్పారు. కార్యక్రమంలో ఎస్‌వో మంజుల, వినోద, సువర్ణ పాల్గొన్నారు.

కొనసాగుతున్న నెల్లిగుట్ట ఉత్సవాలు

వంగూరు, జనవరి 23 : మండలంలోని సర్వారెడ్డిపల్లి గ్రామ పంచాయతీలోని హైదరాబాద్ -శ్రీశైలం ప్రధాన రహదారిపై వున్న నెల్లిగుట్ట వద్ద సయ్యద్ షావలీ దర్గా ఉత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. హైదరాబాద్‌తో పాటు వంగూరు, సర్వారెడ్డిపల్లి గ్రామాల నుంచి గంధాన్ని దర్గా వద్ద తెల్లవారుజామున భక్తిశ్రద్ధలతో అప్పగించారు.

సింగోటం జాతరకు అదనపు బస్సులు నడపాలి

కోడేరు జనవరి 23 : సింగోటం లక్ష్మీనర్సింహ్మస్వామి జాతరకు అదనపు ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచే కాకుండా ఇతర మండలాల నుంచి మండలం మీదుగా భక్తుల అధిక సంఖ్యలో వస్తుంటారు. బస్సుల కొరత వల్ల తీవ్ర అసౌకర్యానికిగు రవుతున్నారు.

నేతాజీ సుభాష్‌చంద్రబోస్ సేవలు మరువలేం

నాగర్‌కర్నూల్‌టౌన్, జనవరి 23 : జిల్లా కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనం ఆవరణలో భారత స్వాతంత్ర్య సేనాని నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాంచంద్రారెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం నేతాజీ చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్, మండల నాయకులు సుధాకర్‌రెడ్డి, యుగేంధర్‌రెడ్డి, వెంకటశెట్టి, పాండు, శ్రీనివాసులు, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

ఘనంగా నేతాజీ జయంతి

కల్వకుర్తి, జనవరి 23 : పట్టణంలోని నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం భారత స్వాతంత్ర్య సమరయోధులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని స్థానిక నేతాజి యువజన సంఘ భవనం లో ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భం గా నేతాజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ కమ్యూని టీ దవాఖానలో రోగులకు పండ్లు, బ్రెడ్ పం పిణీ చేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షు డు చిన్నరాంరెడ్డి, మాజీ సర్పంచ్ ఆనంద్‌కుమార్, రామకృష్ణ, శ్రీను పాల్గొన్నారు.

బిజినేపల్లిలో..

బిజినేపల్లి, జనవరి 23: బిజినేపల్లితోపాటు మండలంలోని మంగనూర్, గంగారం గ్రామాల్లో నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటం, విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో ఈశ్వర్, నజీర్, పాషా, శ్రీధర్, రాజా రాంప్రకాశ్, సురేశ్, రత్నశేఖర్ ఉన్నారు.

ఊర్కొండలో..

ఊర్కొండ, జనవరి 23 : నవభారతి ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ జయంతిని వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని మాజీ సర్పంచ్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో మంగళవారం అంబేద్కర్ యూత్ సభ్యులు హాజరుకాగా నేతాజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. నేతాజీ భవనం ఆవరణలో రక్తదాన శిబిరంలో యువకులు పాల్గొని 60 మందికిపైగా రక్తదానం చేశారు. కార్యక్రమంలో తాసీల్దార్ చిన్నకిష్టప్ప, ఎంపీడీవో, ప్రభాకర్, కోఆప్షన్ కలీంపాషా, ఉపసర్పంచ్ నారాయణ, పాల్గొన్నారు.

ఉప్పునుంతలలో..

ఉప్పునుంతల, జనవరి 23 : మండల కేంద్రంలోని బాలుర ప్రాథమిక పాఠశాలలో మంగళవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, బాలామణి, వెంకటేశ్, పద్మావతి, విద్యార్థులు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్‌లో చంద్రబోస్‌చి త్రపటానికిని వాళులర్పిస్తున్న విశ్రాంత ఉద్యోగులు

కొల్లాపూర్‌లో..

కొల్లాపూర్, జనవరి 23 : పట్టణంలోని ప్రభుత్వ ఎస్సీ-ఏ బాలుర హాస్టల్‌లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడులకను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా బోస్ చిత్రపటానికి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పసుల సత్యనారాయణయాదవ్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల జీవిత చరిత్రలు విద్యార్థులు సంపూర్ణంగా ఆకలింపు చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



కల్వకుర్తి దవాఖానలో పండ్లు పంపిణీ చేస్తున్న యువజన సంఘం సభ్యులు

తెలకపల్లిలో బోస్ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

బిజినేపల్లిలో సుభాష్‌చంద్రబోస్‌కుని వాళులర్పిస్తున్న దృశ్యం

ఊర్కొండలో నేతాజీచి త్రపటానికిని వాళులర్పిస్తున్న సంఘం సభ్యులు

అచ్చంపేట: నడింపల్లి పాఠశాలలో..

కొల్లాపూర్ ఎస్సీబాలుర హాస్టల్‌లో నేతాజీచి త్రపటానికిని వాళి..

పుస్తకాలు చదివితేనే జ్ఞానం

అదనపుకలె క్టర్‌కుగ్రంథాలయబ డ్జెట్‌నుఅం దజేస్తున్న అధికారులు

- అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్

నాగర్‌కర్నూల్, జనవరి 23: పుస్తకాలు చదివితే జ్ఞానం వస్తుందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్ అన్నారు. మంగళవారం తన చాంబర్‌లో గ్రంథాలయశాఖా జిల్లా అధికారులు 2024-25 వార్షిక సంవత్సరాల బడ్జెట్ అంచనాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలోని 17 గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. అధికారులు ప్రజలకు గ్రంథాలయాలపై అవగాహన కలిగించాలని, వాటి ప్రాముఖ్యతను వివరించాలనిన్నారు. అనేక రకాల పుస్తకాలు, న్యూస్ పేపర్స్ గ్రంథాలయాల్లో ఉంటాయని, అందుబాటులో ఉండే గ్రంథాలయాలకు వెళ్లి చదువుకోవాలని సూచించారు. నిబంధనల ప్రకారం పుస్తకాలు తీసుకొని చదువుకోవచ్చునని చెప్పారు. పుస్తక పఠనం చాలా మంచిదన్నారు. అనేక మంది రచయితలు మంచి పుస్తకాలు రాయడం జరిగిందన్నారు. విద్యా, వైద్య గ్రంథాలతోపాటు పాఠశాలలు, కళాశాలల పుస్తకాలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. లైబ్రేరియన్లు ప్రజలకు గ్రంథాలయాలపై అవగాహన కలిగించాలని చెప్పారు. మండల కేంద్రాల్లో ఉండే గ్రంథాలయాలకు ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి చదువుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా కార్యదర్శి మనోజ్, లైబ్రేరియన్ సుబ్బయ్య పాల్గొన్నారు.

25న వ్యాసరచన పోటీలు

నాగర్‌కర్నూల్, జనవరి 23: జతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 25వ తేదీన జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాలల్లో విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస, చిత్రలేఖనం పోటీలు నిర్వహిస్తున్నట్లు డీఈవో గోవిందరాజులు మంగళవారం ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా 'ప్రజాస్వామ్యంలో ఓటింగ్‌కు మించినదేది లేదు, నేను తప్పక ఓటేస్తాను, ఓటు ప్రాధాన్యం' అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాస పోటీలు నిర్వహించారులని పేర్కొన్నారు. పోటీలు అనంతరం సంబంధించిన ఫొటోలకు డీఈవో కార్యాలయానికి పంపించాలని హెచ్‌ఎంలను ఆదేశించారు.

మొక్కలను సిద్ధం చేయాలి

కల్వకుర్తి రూరల్, జనవరి 23 : గ్రామాల్లో హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటేందుకు అవసరమైన విధంగా మొక్కలను సిద్ధం చేయాలని ఎంపీడీవో ఆంజనేయులు అన్నారు. మంగళవారం మండలంలోని జంగారెడ్డిపల్లి, మార్చాల, ఎల్లికల్ గ్రామాల్లోని నర్సరీలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మొక్కల పెంపకానికి అవసరమైన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పలు సూచనలను పంచాయతీ కార్యదర్శులకు తెలిపారు.

ఉరేసుకొని మహిళ ఆత్మహత్య

నాగర్‌కర్నూల్ , జనవరి 23: ఓ మహిళ ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మంగళవారం జిల్లా కేంద్రంలో చోటు చేసుకున్నది. నాగర్‌కర్నూల్‌లో న్యూటీచర్స్ కాలనీకి చెందిన వైష్ణవి(25) ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. కాగా ఆమెకు 10 నెలల బాబు ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. ఈ విషయమై ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

ట్రాక్టర్ ఢీకొని యువకుడికి గాయాలు

నాగర్‌కర్నూల్ , జనవరి 23: నాగర్‌కర్నూల్ మండలం గుడిపల్లి సమీపంలో సోమవారం మధ్య రాత్రి ద్విచక్ర వాహనం, ట్రాక్టర్ ఢీకొనడంతో రేవల్లి మండలం నాగాపూర్ గ్రామానికి చెందిన మల్లేశ్ తీవ్రంగా గాయపడ్డాడు. మల్లేశ్ నాగర్‌కర్నూల్ నుంచి నాగపూర్‌కు వెళ్తుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్‌ను ఢీకొట్టాడు. దీంతో తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు నాగర్‌కర్నూల్ దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్‌కు తరలించారు.

వ్యక్తి ఆత్మహత్య

తెలకపల్లి, జనవరి 23 : ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మంగళవారం చోటు చేసుకున్నది. మండలంలోని కార్వంగకు చెందిన రామకృష్ణ (44) ఆర్థిక ఇబ్బందులతో సోమవారం తన ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడగా గమనించిన కుమారుడు చుట్టుపక్కల వారికి సమాచారం అందించడంతో చికిత్స నిమిత్తం జిల్లా దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ ఆయన మంగళవారం మృతిచెందాడు. భార్య వెంకటమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

మానిటరింగ్ సిస్టం పకడ్బందీగా నిర్వహించాలి

- కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు పంకజ్, సంతోష్

నాగర్‌కర్నూల్, జనవరి 23: ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న సమయంలో డబ్బు, మద్యం పంపిణీ నిరోధం పట్టుకున్న నగదు, మద్యం వివరాల నిర్వహణకు ఎన్నికల సీజన్ మానిటరింగ్ సిస్టంను పకడ్బందీగా నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు పంకజ్, సంతోష్ తెలిపారు. ఎన్నిక సందర్భంగా సీజ్ చేసే నగదు, మద్యం వివరాలను ఈ ఎస్ఎంఎస్ పోర్టల్‌లో మొబైల్ యాప్ ద్వారా నమోదు చేయవచ్చని, డేటా నిర్వహణ, జిల్లా ఎన్నికల అధికారులు, రాష్ట్ర సీఈవోలు, జిల్లా, రాష్ట్రస్థాయి నోడల్ అధికారుల పాత్ర తదతర అంశాలపై తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు తదితర రాష్ట్రాల సీఈవోలు, జిల్లా ఎన్నికల అధికారులతో మంగళవారం న్యూఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న సందర్భంలో పట్టుకునే నగ దు, మద్యంకు సంబంధించి జిల్లా, రాష్ట్ర స్థాయిలోల 25ఏజెన్సీలను గుర్తించడం జరిగిందని, ఇందులో భాగంగా అనుసరించాల్సిన పద్ధతు లు, ఎఫ్ఎస్‌టీ బృందాలు, వ్యయ నిర్వహణ కమిటీలు యాప్ ద్వారా డేటా నమోదు, జిల్లా ఎన్నికల అధికారుల బాధ్యతలు, అదే సమయంలో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారుల బా ధ్యతలు తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ విడుత ఎన్నికల్లో నగదు, మద్యం, సీజ్ చేసిన తర్వాత వాటి విడుదలకు సంబంధించిన వివరాలను సైతం యాప్‌లో పొందుపరచనున్నట్లు వెల్లడించారు. అంతేకాక నగదుకు సంబంధించి క్యూ ర్ కోడ్‌ను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం ద్వారా గత ఎన్నికల్లో రూపొందించిన క్యూర్ కోడ్‌ను లక్షా38 వేల మంది వినియోగించారన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన అనంత రం ఈ యాప్‌ను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. కాన్ఫరెన్స్‌కు ఏవో చంద్రశేఖర్, డీఆర్‌డీఏ నర్సింగరావు, సీఈవో ఉష, డీపీవో కృష్ణ హాజరయ్యారు.

వీ.సీలో మాట్లాడుతున్నపా ల్గొన్న జిల్లా అధికారులు

జంతువుల సంరక్షణ అందరి బాధ్యత

- జిల్లా పరిషత్ సీఈవో ఉష
- జంతువులను రక్షించాలి : డాక్టర్ రమేశ్
- విద్యార్థి దశ నుంచి జంతువుల సంరక్షణకు పాటుపడాలి

ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

నాగర్‌కర్నూల్, జనవరి 23 : జంతువుల సంరక్షణ ప్రతిఒక్కరి బాధ్యతఅని జెడ్పీ సీఈవో ఉష అన్నారు. మంగళవారం నాగర్‌కర్నూల్ క్రీడా మైదానంలో జంతు సంక్షేమ పక్షోత్సవాల్లో భాగంగా జిల్లా పశువైద్య, పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పా ఠశాల విద్యార్థులతో నిర్వహించిన జంతు సంరక్షణ ర్యాలీని సీఈవో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జంతువుల సంక్షేమం కోసం ప్రభుత్వం జంతుహింస నివారణ చట్టం తెచ్చిందని, ఆ చట్టాన్ని ప్రతిపౌరుడు, విద్యార్థి తప్పక తెలుసుకోవాలన్నారు. జంతువులు, పక్షులు, నీటిలో జీవించే జీవులను హింసించినా చట్టప్రకారం జంతు సంక్షేమ బోర్డు శిక్షిస్తుందన్నారు. జంతువుల పట్ల జాలి, దయ, కరుణ చూపాలని, ఆహారం, తాగునీరు అందించాలన్నారు. పెంపుడు జంతువులకు క్రమం తప్పకుండా రోగనిరోధక మాత్రలు వేయించాలన్నారు. జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జీవీ రమేశ్ మా ట్లాడుతూ దేశవ్యాప్తంగా జంతు సంరక్షణ పక్షోత్సవాలు ఈనెల 30వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈనెల 14నుంచి కార్యక్రమాన్ని జిల్లాలో నిర్వహిస్తున్నామని పే ర్కొన్నారు. జంతు హింసకు పాల్పడకుండా కరుణతో ఉంటూ వాటిని సంరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో జంతు సంరక్షణకు స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు సహకరించాలని కోరారు. తద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి దోహదపడాలని, వన్యప్రాణులు కనిపిస్తే అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చి సురక్షిత అటవీ ప్రాంతానికి తర లించాలన్నారు. పక్షుల అవాసాలైన వృక్షాలను నరికివేయొద్దని సూచించారు. జామూన్, వేప, రావి ఇతర మొక్కలను నాటాలన్నారు. పెంపుడు జంతువులను హింసకు గురిచేయొద్దన్నారు. డీఈవో గోవిందరాజులు మాట్లాడుతూ విద్యార్థి దశనుండే జంతు సంరక్షణకు పాటు పడాలన్నారు. శుక్రవారం జిల్లా వ్యాప్తంగా 44 ఉన్నత పాఠశాలల విద్యార్థులచే జంతు సంరక్షణపై వ్యాసరచన పోటీలుంటాయన్నారు. కార్యక్రమంలో జిల్లా భూగర్భ జలశాఖాధికారి రమాదేవి, జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఎరువుల కొరత రానివ్వం

తాడూరులో రికార్డులనుప రిశీలిస్తున్నఅధి కారులు

తాడూరు, జనవరి 23 : రైతులకు ఎరువుల కొరత రానివ్వమని, సరిపడినన్ని ఎరువు అందుబాటులో ఉంచామని నాగర్‌కర్నూల్ డివిజన్ ఏడీఏ రమేశ్‌బాబు అన్నారు. మంగళవారం మండలంలోని భలాన్‌పల్లి, ఐతోల్, ఇంద్రకల్ గ్రామాల్లో ఉన్నటువంటి ఫర్టిలైజర్ దుకాణాలను ఏవో సాయిరమేశ్‌తో కలిసి ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ తాడూరు మండల వ్యాప్తంగా 14వేల ఎకరాల్లో యాసంగి పంట సాగవుతుందన్నారు. ఇందుకు గానూ మండలానికి 1260 మెట్రిక్ టన్నుల యూరియా, 630 మెట్రిక్ టన్నుల డీఏపీ, 320 మెట్రిక్ టన్నుల 20:20 13, 210 మెట్రిక్‌టన్నుల పోటాషియం అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. అవసరమైన రైతులు ఆధార్‌కార్డును చూపించి తీసుకెళ్లాలన్నారు.

ఎరువుల దుకాణం తనిఖీ

తిమ్మాజిపేట, జనవరి 23: మండల కేంద్రంలోని ఇస్కో ఎరువుల దుకాణాన్ని మండల వ్యవసాయాధికారి కమల్‌కుమార్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఎరువుల దుకాణాల్లో నిబంధనల ప్రకారం విక్రయాలు జరుగుతున్నాయా లేదా అని పరిశీలించారు. ఎరువుల దుకాణంలో ఉన్న నిల్వలు, రికార్డుల్లో నమోదు చేసి ఉన్న ఎరువులు సక్రమంగా ఉన్నాయా లేదా అని ఆరా తీశారు. ఎంఆర్‌పీ ధరలకు ఎరువులను విక్రయించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్ట పరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

పదిలోవం దశాతం ఉత్తీర్ణత సాధించాలి

ఉప్పునుంతల, జనవరి 23 : పదో తరగతి పరీక్షలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని డీఈవో గోవిందరాజులు అన్నారు. మంగళవారం ఉప్పునుంతల కేజీబీవీ పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రతిఒక్కరూ ఇష్టపడి చదివి పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. సమావేశంలో జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్‌శెట్టి, ప్రత్యేకాధికారి సైదా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్నడీ ఈవో గోవిందరాజులు

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

అచ్చంపేట రూరల్, జనవరి 23 : వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాలపై మండలంలోని సింగారంలో మంగళవారం ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ఏఈవో రవితేజ తెలిపారు. రైతులకు సమ్మాన్‌నిధి, ఉజ్వల భారత్, అటల్ గరీబ్ హఠావో ద్వారా చౌకధరల పంపిణీ తదితర అంశాలపై అవగాహన కల్పించినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గురుకులంలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలి

అచ్చంపేట రూరల్, జనవరి 23 : మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాలలో ప్రవేశాలకు వచ్చే నెల 6వ తేదీ వరకు గడువు పెంచడం జరిగిందని, సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ మహ్మద్ షర్ఫుద్దీన్ తెలిపారు. మంగళవారం గురుకుల విద్యార్థులతో కలిసి పట్టణంలోని ప్రధాన రహదారిపై అవగాహన ర్యాలీ చేపట్టారు. 5వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరంలో 40మంది విద్యార్థుల చొప్పున సీట్లు ఉన్నాయన్నారు. ఆన్‌లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి ఫిబ్రవరి 11వ తేదీన ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు.